అల్వాల్ డివిజన్ పార్టీ కార్యాలయంలో నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి


అల్వాల్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి


నాగారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీధర్, నాయకులు

ప్రజా సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

- హామీలు మరిచిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి
- భారీ మెజార్టీతో 'రాగిడి' గెలుపు ఖాయం
- బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు వివరించాలి
- ఏఎస్‌రావునగర్ పరిధిలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రచారం
- క్షేత్ర స్థాయిలో ఇంటింటికి విస్తృతంగా పార్టీ శ్రేణుల ప్రచారం

కాప్రా: గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు మహేందర్‌రెడ్డి


ఏఎస్‌రావునగర్‌లో ఓ ఇంట్లో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,పార్టీ శ్రేణులు

మేడ్చల్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో శ్రేణులు.

లక్ష్మాపూర్‌లో ప్రచారం చేస్తున్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, శ్రేణులు.

పీర్జాదిగూడలో ఓటును అభ్యర్థిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి, నాయకులు

అంకిరెడ్డిపల్లిలో కిరాణ షాప్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మల్లాపూర్ డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

నాచారంలో ఓటర్లను కలుస్తూ ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

మల్కాజిగిరి,మే 1: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి సమర్థవంతంగా అమలు చేశారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం అల్వాల్ డివిజన్ పార్టీ కార్యాలయంలో మచ్చ బొల్లారం డివిజన్ నాయకులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలతో ప్రజలకు హామీలు ఇచ్చి వందరోజుల్లోనే మరిచిపోయిందని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతలు ఓటర్లను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని, కానీ ప్రజలు నమ్మి ఓటు వేసే పరిస్థితిలో లేదన్నారు. ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డిని గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం బీసీ మాజీ చైర్మన్ శ్రీధర్, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, రమేశ్, పరమేశ్, రాజేశ్, లక్ష్మణ్‌యాదవ్, శోభన్‌బాబు,సరితా, రమేశ్,సులోచన ఉన్నారు.

- **చర్లపల్లి:** ప్రజా సంక్షేమాన్ని విస్మరిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్‌రావునగర్ తదితర ప్రాంతాలలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు బద్రుద్దీన్, డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కుమార్ స్వామిలతో కలిసి మల్కాజిగిరి నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, ఉప్ల్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ అందించేందుకు కృషి చేయాలన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని పేర్కొన్ని కాంగ్రెస్ పార్టీ నిర్వహించారు.
- **కాప్రా:** కాప్రాడివిజన్ పరిధి గాంధీనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో కాప్రాడివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎన్.మహేష్, భాస్కర్‌గౌడ్, పాల్గొన్నారు.
- **పీర్జాదిగూడ:** పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు రవీందర్, నాయకులతో కలిసి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
- **కీసర:** కీసర మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం జడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి,కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు వెంకటేశ్ ముదిరాజ్, కవితశశికాంత్ ముదిరాజ్,పాల్గొన్నారు.

- **మల్కాజిగిరి:** మల్కాజిగిరి నియోజక వర్గం ప్రజలకు రైల్వే చక్రబంధం నుంచి విముక్తి కల్పిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి,కార్పొరేటర్ సబితా కిశోర్ అన్నారు. బుధవారం సాయినగర్ కాలనీలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని కార్పొరేటర్లు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మల్లేష్‌గౌడ్, గిరి, విశాల్, మహేష్, అంజయ్య, హనుమంతు, వాణి, ముత్తు, లక్ష్మి, వీరమణి, నందిని తదితరులు పాల్గొన్నారు.
- **మల్లాపూర్ :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్, భవానీనగర్, కేఎల్‌రెడ్డినగర్‌లలో బీఆర్ఎస్ నాయకులు మహిళా నాయకురాళ్లతో కలిసి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతు కారు గుర్తకు ఓటు వేయాలంటు ఓటర్లను అభ్యర్థించారు.

ఎబీఆర్ఎస్ నాయకుడు మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈసీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మహిళలు

దమ్మాయిగూడలో ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, నాయకులు

వెంకటాపురం డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్

తూంకుంట మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్ సురేశ్, శ్రేణులు.


పోచారం పరిధి నారపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు,కార్యకర్తలు.

నేడు మేడ్చల్‌లో బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం

మేడ్చల్, మే 1: బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సీహెచ్.దయానంద్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌లు కోరారు. గురువారం ఉదయం 9 గంటలకు మేడ్చల్ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సమావేశానికి బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, మాజీ ఎంపీపీలు, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు, మండల పార్టీ శ్రేణులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్యఅతథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి విచ్చేసున్న సందర్భంగా సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

మల్లారెడ్డిలో ఎంబీఏ సూపర్ అచీవర్స్, క్లాస్ ఆఫ్-24 సత్కారాలు

మేడ్చల్, మే 1: అభ్యాస అనుభవం విద్యతో పాటు జవాబుదారిగా తీర్చిదిద్దడం ఎంతో ముఖ్యమని ఎంఆర్‌యూ వైస్ ఛాన్స్‌లర్ వీఎస్‌కే రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీ క్యాంపస్ ఆడిటోరియంలో సన్‌స్టోన్ సహకారంతో ఎంఆర్‌యూ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎంబీఏ సూపర్ అచీవర్స్, క్లాస్ ఆఫ్-2024ని సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌యూ వైస్ ఛాన్స్‌లర్ విఎస్‌కే రెడ్డి, సన్‌స్టోన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ మోహిత్ వాటల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ ఏఎస్‌రావు సేవలు చిరస్మరణీయం

చర్లపల్లి, మే 1: డాక్టర్ ఏఎస్‌రావు దేశానికి, కార్మికులకు చేసిన సేవలు చిరస్మరణీయమని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఈసీఐఎల్)సీఎండీ అనురాగ్ కుమార్ పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్‌రావునగర్‌లో ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక అధ్యక్షుడు గొడుగు యాదగిరిరావు అధ్యక్షతన డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహామనిషి ఏఎస్‌రావు టెలిఫిల్మ్‌ను సుందరయ్య విజ్ఞాన కేంద్రం చైర్మన్ బీవీ.రాఘవులుతో కలిసి ఈసీఐఎల్ సీఎండీ అనురాగ్‌కుమార్ ప్రారంభించారు.

మూడో డివిజన్ అధ్యక్షుడిగా కోనేటి వెంకట్

పీర్జాదిగూడ, మే1: పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు బండారి రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించి నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా స్థానిక పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చించి డివిజన్ నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ నూతన అధ్యక్షుడిగా కోనేటి వెంకట్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బానోత్ భిక్షపతి నాయక్, ఉపాధ్యక్షులుగా మనోహర్‌రెడ్డి,పిన్నపురెడ్డి, ప్రధానకార్యదర్శిగా పింగళి జోగిరెడ్డి, జాయింట్ సెక్రటరీ బింగి శ్రీనివాస్‌గౌడ్, ఆర్టనైజింగ్ సెక్రటనీగా బానోత్ పాండులతో పాటు యువజన విభాగం అధ్యక్షుడిగా పప్పుల జోసెఫ్‌రెడ్డి , సీనియర్ సిటిజన్ విభాగం అధ్యక్షుడిగా గంధమాల నరిగ్‌రావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి, డివిజన్ల ప్రతినిధుల, నాయకులకు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ప్రతినిధులకు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

కీసర, ఏప్రిల్ 1: పేకాట స్థావరంపై పోలీసులు దాడులు చేసి ఐదుగురిని పట్టుకున్న ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వెంకటయ్య కథనం ప్రకారం.. భోగారం గ్రామ శివారులో కొంతమంది గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సైలు శ్రీనివాస్‌రెడ్డి, మధు, సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న స్థావరంపైదాడులను నిర్వహించారు. ఈ దాడుల్లో కుమ్మరి లక్ష్మయ్య, సంకురు గణేశ్, తిప్పోజి జంగాలు, బొక్కా ప్రవీన్‌రెడ్డి, నర్సింహారెడ్డిని పట్టుకోగా ఇంకో ముగ్గురు వ్యక్తులు స్వామి, కుంట్ల నవీన్‌రెడ్డి, బార్ల శ్రీనివాస్ పరారయ్యారు. పట్టుబడ్డ వ్యక్తుల నుంచి నాలుగు సెట్ల పేకముక్కలు, రెండు కార్లు, మూడు బైకులు, ఐదుసెల్‌ఫోన్‌లు,రూ.30వేల నగదును స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం పోలీసులు పేకాటారాయుళ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజీవ్ గృహకల్ప కాలనీలో ఫ్లాగ్ మార్చ్

మేడ్చల్ కలెక్టరేట్, మే 1 : లోక్‌సభ ఎన్నికల్లో కీసర పోలీసులు బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని సీఐ వెంకటయ్య కోరారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మకమైన ప్రాంతాల్లో ఒకటైన బండ్లగూడలోని రాజీవ్ గృహకల్పలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు.ప్రజలకు భద్రత కల్పిస్తూ శాంతియుత వాతవరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఈ మార్చ్ నిర్వహించి ప్రజలకు నమ్మకాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పన్నులు చెల్లింపులో ప్రజల నుంచి స్పందన

మేడ్చల్ కలెక్టరేట్, మే 1: పన్నులను 5 శాతం రాయితీతో చెల్లింపునకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. నాగారంలో 19259 ఇండ్లకు రూ.19.13 కోట్ల డిమాండ్ ఉండగా 5191 ఇండ్ల యజమానులు రూ. 5.02 కోట్ల పన్నులు (26.27)శాతం చెల్లించారు. దమ్మాయిగూడలో 20056 ఇండ్లకు రూ. 16.36 కోట్ల డిమాండ్ ఉండగా 3638 ఇండ్ల యజమానులు రూ.2.90 కోట్ల పన్నులు (17.73) శాతం చెల్లించారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

నేరేడ్‌మెట్, మే 1: జిజ్ఞాస ప్రతిభ పోటీల్లో మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని 16 విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఇద్దరు ప్రథమ, ఒకరు ద్వితీయ స్థానాల్లో విజయం సాధించారు. బుధవారం రాజ్‌భవన్‌లోని సంస్కృతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం హాజరయ్యారు. విజయం సాధించిన విద్యార్థులకు రూ.5వేలు నగదుతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు.

కదం తొక్కిన కార్మిక లోకం

గోధుమకుంట పంచాయతీ కార్యాలయం వద్ద

మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందాలు: మేడే వేడుకలను మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్ నియోజకవర్గాల పరిధిలో కార్మికులు, కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఎర్ర జెండాలను ఎగురవేసి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. మేడే సందర్భంగా మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం, కార్మిక సేవా సంఘం ఆధ్వర్యంలో కార్పొరేటర్ జె. ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెండాను ఎగుర వేశారు.

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్లో జెండాను ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

శామీర్‌పేట: మేడే సందర్భంగా యాడారం గ్రామంలో లింగోళ్ల హనుమాన్‌దాస్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణా, లక్ష్మణ్, చంద్రం పాపయ్యయాదవ్‌లు కార్మిక జెండాను ఎగరవేసి పారిశుధ్య కార్మికులను సన్మానించారు.


పోచారం మున్సిపాలిటీ కార్మికులను మేడే సందర్భంగా శాలువలు కప్పి సన్మానిస్తున్న చైర్మన్ బి.కొండల్‌రెడ్డి,కౌన్సిలర్లు.

నాచారంలోని పారిశ్రామికవాడలో మేడే వేడుకల్లో కార్మిక నేతలు

చర్లపల్లి పారిశ్రామికవాడలో..

కీసర ప్రధాన చౌరస్తాలో మేడే వేడుకలు

మేడ్చల్: మే డే వేడుకల్లో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్, కార్మిక నాయకులు, కార్మికులు.

IN THE COURT OF THE JUDGE FAMILY COURT AT WARANGAL

F.C.O.P.No. 557 of 2023

Between :
Arandkar Varun ...Petitioner
And
Smt. A. Himabindu @ Arpitha ...Respondent

To,
R) Smt. A. Himabindu @ Arpitha, W/o Varun, D/o Amaresh, Age: Major, Occu: Private Employee, R/o H.No. 13/199/29/1 V. Nageshwar Rao Nilayam, Plot No. 28 Madhusudhan Nagar, Malkajgiri, Medchal Malkajgiri District.

Please take the notice that the above named petitioner had filed the above F.C.O.P against you for grant of divorce under section 13 (i) (ia) of Hindu Marriage Act, which has been coming for your appearing since a long time, that you have been escaping to appear before this Hon'ble court by managing the concern people, as such now the above case is finally posted for your appearance on 06-06-2024 at 10.30 am before the above said court, as such you have to either in person or advocate failing which the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
Sd/- **R. SRIHARI SWAMY**
V. LALITHA KUMARI
ADVOCATES -WARANGAL